www.akshratimes.com

తెలుగు దినపత్రిక

అక్షర టైమ్స్

మా అక్షరం ప్రజల పక్షం

వై.యస్.ఆర్.కడప జిల్లా/అన్నమయ్య జిల్లా

## పల్లె పండుగ కార్యక్రమంలో సిసి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ



చాపాడు,అక్టోబర్ 15.అక్షర టైమ్స్:-

అల్లాడుపల్లె గ్రామ పంచాయతీలో పల్లె పండుగ కార్యక్రమం జరిగింది. సిసి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రామానుజం, పంచాయతీ విస్తరణ అధికారి రాధ క్రిష్ణ వేణి, మండల ఇంజినీరింగ్ అధికారి కేశవ సాయి వర్మ, ఉపాధి హామి ఏ పీ ఓ జగదీశ్వర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సుబ్బ రామానుజమ్మ,(ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్) సిబ్బంది, వెలుగు సిబ్బంది, సచివాలయం సిబ్బంది, తెలుగు దేశం నాయకులు పెరుగు వీర నారాయణ యాదవ్, గోసుల వీరారెడ్డి, గోసుల క్రిష్ణా రెడ్డి, యర్రమాచు వేంకటేశ్వర రెడ్డి, గోసుల యల్లారెడ్డి, రాసుపల్లె వీరారెడ్డి, రాసుపల్లె వీర భాస్కర్ రెడ్డి మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అమ్మ పేరుతో ఒక మొక్క నాటుదాం - జే.బీ.వీ.ఎస్.ది ప్రిజర్వర్ సేవా సమితి

## గాంధీనగర్ హై స్కూల్ హెచ్.ఏం పుష్పకుమారి






కడప,అక్టోబర్ 15.అక్షర టైమ్స్:-

భారత భూమి ని కాలుష్య రహిత భూమిగా చేయాలన్నా సంకల్పంతో ప్రతి భారతీయుడు నడుంబిగించి మనకు జన్మనిచ్చిన అమ్మ పేరుతో ఒక మొక్కను నాటి సంరక్షిం చాలి గాంధీనగర్ హై స్కూల్ హెచ్.ఏం పుష్పకుమారి అన్నారు. నెహ్రూ యువ కేంద్ర కడప వారి సహకారం తో జే.బీ.వీ.ఎస్. ది ప్రిజర్వర్ సేవా సమితి ఆధ్వర్యంలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా కడప స్థానిక గాంధీనగర్ హైస్కూల్లో నిర్వహించిన అమ్మ పేరు తో ఒక మొక్క నాటుదాం అనే కార్యక్రమంలో ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన




ఆమె మాట్లాడుతూ చెట్లను నాటి పెంచడం బాధ్యతగా తీసుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా జే.బీ.వీ.ఎస్.ది ప్రిజర్వర్ సేవా సమితి వ్యవస్థాపకుడు మరియు ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్ అయిన అశోక్ మాట్లాడుతూ జన్మ నిచ్చిన అమ్మను ఎంతగా ప్రేమించి జాగ్రత్తగా వారిని చూసుకుంటామే అలాగే ప్రకృతిని ప్రేమించాలని అందుకు నిదర్శనంగా మొక్కలు నాటి పెంచాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది రమేష్, మేరీ, రాజ్యలక్ష్మి, సంస్థ సభ్యులు సంస్థ సభ్యులు కాశీవిశ్వనాద్ తదితరులు పాల్గొన్నారు.

## సిమెంటు రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన

## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి





చిన్నమండెం,అక్టోబర్ 15.అక్షర టైమ్స్:-

నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో సిమెంటు రోడ్లు, డ్రైనేజీ కాలవలు ఏర్పాటు చేసి గ్రామాలను అభివృద్ధి చేయడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం చిన్నమండెం మండలం, వందాడి గొర్లముదివీడు క్రాస్ తూర్పల్లి రోడ్డులో సిసి రోడ్డు నిర్మాణానికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ పల్లెల్లో అభివృద్ధిని కాంక్షిస్తూ ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు ఏడు రోజులపాటు పల్లెపండుగ వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. పల్లెపండుగ వారోత్సవాల్లో భాగంగా గ్రామాల్లో త్రాగునీరు, విద్యుత్తు, రహదారులు, డ్రైనేజ్ వంటి మౌలిక సదుపాయాల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున పల్లెపండుగ వారోత్సవాలను నిర్వహిస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 4500 కోట్లతో 30 వేల పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. దీంతో ప్రతి గ్రామంలో నూతన శోభ సంతరించుకోనుందన్నారు. ఇప్పుడు శంకుస్థాపనలు చేసిన పనులన్నింటినీ సంక్రాంతి నాటికి పూర్తి చేసేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు. ప్రభుత్వం పల్లెలకు పూర్వవైభవం తెచ్చేందుకే పల్లె పండుగ పేరుతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. రాబోయే రోజులలో ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు కొబ్బరికాయ కొట్టి సిమెంటు రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.




## చిత్తూరు జిల్లా ఇంఛార్జి మంత్రిగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

అమరావతి,అక్టోబర్ 15.అక్షర టైమ్స్:-

చిత్తూరు జిల్లా ఇన్చార్జి మంత్రిగా రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి ని నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు మంగళవారం నాడు ఉత్తర్వులు జారీ అయ్యాయి.

## నేటి యువతరానికి అబ్దుల్ కలాం అంకితభావం ఆదర్శం




బద్వేల్,అక్టోబర్ 15.అక్షర టైమ్స్:-

బద్వేల్ లో నేటి తరానికి ప్రేరణగా నిలిచిన డాక్టర్ పిజే అబ్దుల్ కలాం 93వ జయంతి కార్యక్రమం కడప జిల్లా బద్వేల్ పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో అధ్యక్షులు డాక్టర్ మీనాక్షి రెడ్డి ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక సామాన్య కుటుంబంలో జన్మించి అత్యున్నత శిఖరాలను అధిరోహించిన మహనీయుడు డాక్టర్ పి జే అబ్దుల్ కలాం అని ఆయన జీవితం నేటి తరానికి స్ఫూర్తిగా నిలుస్తుంది అని అన్నారు. ఆయన రాష్ట్రపతిగా పనిచేసి భారతరత్న అవార్డు గ్రహీతగా పొందిన మహనీయుడు అన్నారు ఆయనను స్పందించుకోవడం మనందరి బాధ్యతగా ఉందన్నారు. ఆయన పట్టుదల క్రమశిక్షణ జ్ఞాన విజ్ఞానంతో ఇంజనీరుగా శాస్త్రవేత్తగా పనిచేసిన ఆయన సేవలు దేశానికి ఎంతో ఉపయోగపడ్డాయి అన్నారు. ఆయన జయంతి కార్యక్రమం మనం జరుపుకోవడం ఆనందంగా ఉందని అటువంటి మహనీయుల జయంతి ఉత్సవాలు జరుపుకొనుట మన కర్తవ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉద్యోగుల సంఘం కార్యదర్శి కత్తి బ్రహ్మయ్య కోశాధికారి గంగన్న ఆర్గనైజింగ్ కార్యదర్శి ముల్లపాటి పిచ్చయ్య, ఉపాధ్యక్షులు ఏ లక్ష్మిరెడ్డి శ్రీరాములు, సుబ్బరాయుడు, ఇస్మాయిల్, గ్రేసియ స్ మహబూబ్ బాషా, తదితరు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## మాజీ కౌన్సిలర్ భౌతిక కాయానికి సందర్శించిన వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



ప్రొద్దుటూరు,అక్టోబర్ 15.అక్షర టైమ్స్:-

ప్రొద్దుటూరు మాజీ కౌన్సిలర్ షాబుద్దీన్ మరణించిన వార్త తెలుసుకొని ప్రొద్దుటూరు మాజీ శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆయిల్ మిల్ ఖాజా, పోలీస్ కంప్లైంట్ అథారిటీ బోర్డు మెంబర్ కాకర్ల నాగశేషారెడ్డి లు వారి ఇంటి దగ్గరికి వెళ్లి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటానికి ఘన నివాళులు అర్పించిన బీజేపీ పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్





రాజంపేట,అక్టోబర్ 15.అక్షర టైమ్స్:-

పట్టణ శివార్లలోని బీజేపీ పార్లమెంట్ జిల్లా కార్యాలయంలో మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా బీజేపీ పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం చిత్ర పటానికి పుష్పంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికీ ఏపీజే అబ్దుల్ కలాం చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా షబ్బీర్ అహ్మద్ మాట్లాడుతూ దేశంలోని యువత ఏపీజే అబ్దుల్ కలంను ఆదర్శంగా తీసుకొని, దేశ అధివృద్ధి లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కృష్ణ యాదవ్, జిల్లా కార్యదర్శి సమ్మెట నరేంద్ర రాజు, జనసేన గోపాల్, బీజేపీ నాయకులు తోట రామయ్య, హరి రాజు, రవి, రమణయ్య, హరి, చిన్న, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలపై స్పందించని మైదుకూరు మున్సిపల్ అధికారులు

## రైతు సేవ సమితి జిల్లా అధ్యక్షులు ఏవి.రమణ





మైదుకూరు,అక్టోబర్ 15.అక్షర న్యూస్:-

గ్రామ పంచాయతీ నుండి మున్సిపాలిటీగా మారి 13 సంవత్సరాలు ప్రతి సంవత్సరం డ్రైనేజ్ కాలువలు క్లీనింగ్ పేరుతో లక్షల నిధులు డ్రా చేస్తున్నారు. కానీ వర్షం వచ్చిన ప్రతిసారి ప్రధాన రోడ్డు పై వర్షపు నీరు నిల్వ ఉంటుంది. వర్షపు నీరు డ్రైనేజీ కాలవలోకి వెళ్లే విధంగా మట్టిని క్లీన్ చేసే విధానం చేయకపోవడం చూస్తే చాలా బాధాకరం అనిపిస్తోంది. పాలకవర్గంలో ఉన్నటువంటి పాలకులు చెప్పిన విధంగా బిల్లులు డ్రా చేసుకోవడం తప్ప ప్రజలకు ఉపయోగపడే విధంగా పనులు చేయకపోవడం విడ్డూరంగా ఉంది అధికారులకు పనులపైన అవగాహన ఏవిధంగా ఉందో చూస్తే అర్థం అవుతుందని రైతు సేవాసమితి జిల్లా అధ్యక్షులు ఏవి.రమణ అన్నారు. ఎం.మైదుకూరు పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలి నుండి ప్రధాన రోడ్డు నుండి డ్రైనేజీ లోకి వర్షపు నీరు వెళ్లే విధంగా ఏర్పాటు చేసే విధంగా చర్యలు అధికారులు తీసుకోలేదు. చిన్నపాటి వర్షం పడిన పట్టణంలోని కొన్ని వీధులలో కూడా ఎక్కడి నీరు అక్కడ నిలుస్తుంది. ఆ నీరు డ్రైనేజీ లోకి వెళ్లకుండా ఉంటుంది. మైదుకూరు పట్టణరైతు సేవాసమితి కార్యదర్శి కే.రామ్మోహన్ తో కలిసి నీరు నిలిచిన ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ అధికారుల స్పందించి వర్షపు నీరు నిలువ



ఉండకుండా పట్టణంలోని పలు విధులలో డ్రైనేజీ కలవలేక ఇబ్బంది పడుతున్న స్థానికులు వాటిపైన కూడా తగు చర్యలు తీసుకొని ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులకు తెలియజేస్తున్నాము.

## కడప డిఎస్పిని కలిసిన సిద్ధవటం మండల నేతలు



సిద్ధవటం,అక్టోబర్ 15.అక్షర టైమ్స్:-

కడప డిఎస్పీగా పదవి బాధ్యతలు చేపట్టిన ఏ వెంకటేశ్వరులను తన కార్యాలయంలో మంగళవారం కడ పాయపల్లె నేతలు శివరామిరెడ్డి నాగరాజు తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ శివరాం రెడ్డి మాట్లాడుతూ గతంలో సిద్ధవటం మండల ఎస్సైగా విధులు నిర్వహించి మండలంలో పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్న కడప డిఎస్పి వెంకటేశ్వర్లు మహోన్నత మైన వ్యక్తి అనిఆయన అన్నారు.

# పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే





కమలాపురం,అక్టోబర్ 15.అక్షర టైమ్స్:-
వీరపునాయుని పల్లె మండలం - ఉరుటూరు పంచాయతీలో పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమములో భాగంగా ఊరుటూరు గ్రామ పంచాయితీలో 20 లక్షల రూపాయలతో సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేసిన కమలాపురం నియోజకవర్గం ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణ చైతన్య రెడ్డి కేవలం సీసీ రోడ్లు మాత్రమే వెయ్యడం వల్ల వర్షపు నీరు మరియు డ్రైనేజీ నీరు రోడ్ల మీద నిలబడి ప్రజలకు ఇబ్బంది కలిగిస్తాయని కావున, వాటితో పాటు డ్రైనేజీ కాలువలను కూడా ఒక్కే సారి వెయ్యాలని అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పని వర్కర్స్ తో మాట్లాడుతూ మీరు చేసిన పనుల వల్లే రోడ్లకు మరియు గోకులం షెడ్లకు ఈ నిధులు వచ్చాయని, ఇంతక ముందు కూడా నిధులు వచ్చేవి అని కానీ, వాటిని వేరే పనులకు ఉపయోగించేవారని, ఈ సారి అలా కాకుండా ఎక్కడి నిధులు అక్కడే ఉపయోగించి అభివృద్ధి చెయ్యాలనే మంచి ఉద్దేశ్యముతో ప్రభుత్వం ముందుకు వెళుతోంది అని, ఇంకా ఎక్కువ మంది ఉపాధి హామీ పనులకు వెళ్తే ఇంకా నిధులు ఎక్కువ వస్తాయని ఎమ్మెల్యే తెలియజేశారు. డ్వాక్రా సంఘాల మహిళల విజ్ఞప్తి మేరకు డ్వాక్రా మీటింగులు పెట్టుకోవడానికి సచివాలయ భవనాల్లో లేదా పాత సచివాలయ భవనాని కానీ పరిశీలించి ఏర్పాటు చెయ్యాలని అధికారులను ఆదేశించారు. స్థానిక మహిళల కంప్లయింట్ మేరకు వీదిలో నీరు నిలబడుతున్న చోట, కొత్త రోడ్లతో పాటు వాటిని కూడా మరమ్మత్తు చెయ్యాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమములో మండల ప్రభుత్వ అధికారులు, గ్రామ పంచాయితీ ప్రజలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

# సిమెంటు రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

## డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి







గాలివీడు,అక్టోబర్ 15.అక్షర టైమ్స్:-
మండలం ఎగువ గొట్టివీడు గ్రామం నగరిలో పల్లెబాట కార్యక్రమంలో డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ఎగువ గొట్టివీడు గ్రామం నగరిలో సిమెంటు రోడ్డు నిర్మాణానికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి భూమి పూజ చేశారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్లు డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేసి గ్రామాలను అభివృద్ధి చేయడం జరుగుతుందని "డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి " పేర్కొన్నారు.

# ఇంటింటికి పేపర్ వేసే స్థాయి నుంచి రాష్ట్రపతిగా ఎదిగిన నేటి తరం

## మార్గదర్శి ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు




రాజంపేట అక్టోబర్ 15.అక్షర టైమ్స్:-
పట్టణ శివార్లలోని జనసేన కార్యాలయంలో రాజంపేట పార్లమెంట్ జనసేన సమన్వయకర్త శ్రీ యల్లటూరు శ్రీనివాస రాజు సూచనల మేరకు ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఏపీజే అబ్దుల్ కలం చిత్రపటానికి మాజీ జడ్పీటిసి జనసేన నాయకులు యల్లటూరు శివరామరాజు పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా శివరామరాజు మాట్లాడుతూ దేశానికి ఏపీజే అబ్దుల్ కలాం చేసిన సేవలను కొనియాడుతూ ఏపీజే అబ్దుల్ కలాం ఆస్థి 3 పాంట్లు, 6 షర్టులు, 3 సూట్లు, 1వాచ్, 2500 పుస్తకాలు, బెంగుళూరు కు చెందిన సైంటిస్ట్స్ కమ్యూనిటీ ఆయనకు ఎప్పుడో ఇచ్చిన ఒక ఇల్లు సున్నా బ్యాంకు బ్యాలెన్స్ లేనని వివరాలు తెలియజేసారు ఆస్తులు లేకపోయిన 144 మంది కోట్ల భారతీయుల ప్రేమాభిమానాలు దక్కించుకున్న మహానుభావుల గొప్పదనాన్ని ఏమని వర్ణించగలమన్నారు. ఏపీజే అబ్దుల్ కలం స్ఫూర్తిని మరింతమందికి తెలియజెప్పి యువతరాన్ని వారి దారిలో పయనిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. నిగర్వి, నిరాడంబరుడు, అపరమేధావి, మాజీరాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 93వ జయంతి సందర్భంగా భారతదేశ పౌరులుగా జనసేన రాజంపేట శాఖ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల ఘన నివాళ్ళి అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సమ్మెట శివప్రసాద్ (ఎక్స్ సర్పంచ్), నారదాసు రామచంద్ర, చిట్టే భాస్కర్, కట్టారు బాబు, మౌళ,పివిఆర్ కుమార్, గాజుల చిన్న కుళాయప్ప, వినోద్ వర్మ, అమీర్, బాలాజీ, చింతల శివ, సాయి తదితరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ గురుకులంలో ఘనంగా అబ్దుల్ కలామ్ జయంతి వేడుకలు



బ్రహ్మంగారిమఠం,అక్టోబర్ 15.అక్షర టైమ్స్:-
మండలంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల బాలుర పాఠశాలలో అణు పితామహుడు, మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలామ్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి, విద్యార్థులకు అబ్దుల్ కలామ్ జీవితం భారత దేశానికి అణు పరీక్షలు చేసి మిస్సెల్ పితామహుడు గా దేశ అభివృద్ధి కోసమే వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలనీ కళాశాల ప్రిన్సిపాల్ పద్మనాభ మూర్తి తెలిపారు. విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సుబ్బరామయ్య,ఉపాధ్యాయులు, బసిరెడ్డి ,హిదయతుల్ల, ప్రేమ్ కుమార్, బొల్లు రామమోహన్, గురు రత్నం, అశోక్, ప్రవీణ్, నాగభూషణం, శివ నారాయణ, నాగసుబ్బారెడ్డి, మహేంద్ర, ప్రవీణ్, మహేష్, రాహుల్, షంశీర్, శ్రీనివాసులు, తిరుపాళ్, ప్రతాప్, నాన్ టీచింగ్ వారు సత్యం, కిషోర్, దేవదాస్, అమీర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రైవేటు ట్రావెల్స్ యాజమాన్యాల దోపిడీని అరికట్టాలి డివైఎఫ్ఐ నాయకులు




బద్వేల్,అక్టోబర్ 15.అక్షర టైమ్స్:-
నియోజకవర్గ ప్రజల అవసరాలను ఆసరాగా తీసుకొంటున్న ప్రైవేటు ట్రావెల్స్ యాజమాన్యాల పై చర్యలు తీసుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని తెలిపారు. మంగళవారం నాడు బద్వేల్ కార్యాలయం నందు విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముడియం చిన్నిమాట్లాడుతూ దసరా పండుగ సీజన్ లో ప్రజల అవసరాలను అవకాశంగా తీసుకొని జిల్లా లో ప్రైవేటు ట్రావెల్స్ యాజమాన్యాలు ప్రజల వద్ద నుండి అధిక రీతిలో ధరలు చార్జీలు వసూలు చేస్తున్నారు అన్నారు. పండుగ పూట రావాలన్న తిరిగి వెళ్ళాలన్న ప్రజల భయపడే రీతిలో ట్రావెల్స్ యజమానులు చార్జీలు వసూలు చేస్తున్నాయి అన్నారు. విజయవాడ, హైదారాబాద్ వంటి ప్రాంతాలకు 3000 రూపాయలు నుండి 5000 వరకు చార్జీలు వసూలు చేస్తున్నారు. ఎదేచ్చగా పబ్లిక్ గా ఆన్లైన్ లోనే అధిక మొత్తంలో ధరలు చూపిస్తున్న రవాణా శాఖ అధికారులు పట్టించుకోలేదు అంటే ఏ స్థాయిలో నిర్లక్ష్యం గా వున్నారో అర్థం అవుతున్నది అన్నారు.కేవలం రవాణా శాఖ అధికారుల నిర్లక్ష్యం తోనే ఇదంతా జరుగుతుంది అన్నారు. లేదంటే మామూళ్ల మత్తులో జోగున్నారా అని అనుమానం వ్యక్తం అవుతుంది అన్నారు. అధికారులు ఇప్పటికైనా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ఇటువంటి ప్రైవేటు ట్రావెల్స్ యాజమాన్యాలు పై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో డివైఎఫ్ఐ గా ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్, షరీఫ్, ఎస్కే అదిల్, మహిళా కో కన్వీనర్ నాగలక్ష్మి, ఫాతిమా, ఉపాధ్యక్షులు యువరాజ్ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భారత మాజీ రాష్ట్రపతి, ఏపీజే అబ్దుల్ కలామ్ జయంతి వేడుకలు




పోరుమామిళ్ల,అక్టోబర్ 15.అక్షర టైమ్స్:-
పోరుమామిళ్లలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో భారత మాజీ రాష్ట్ర పతి, బహుముఖ ప్రజ్ఞాశీలి, మిసైల్ మ్యాన్, గొప్ప శాస్త్రవేత్త, దేశానికి రాష్ట్రపతిగా సేవలందించిన మహనీయులు, భారత రత్న గ్రహీత, స్వర్గీయ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గారి 93వ జయంతి భౌతిక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ వెంకట్రావు గారి ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీ సగిలి ప్రకాష్ రావు గారి ప్రకాష్ రావు గారి అధ్యక్షతన సమావేశం జరిగింది. పేపర్ బాయ్ నుంచి శాస్త్రవేత్త, రాష్ట్రపతి వరకు ఎదిగి పిల్లలకు అత్యంత ఇష్టమైన వ్యక్తిగా కలాం పేరు తెచ్చుకున్నారు. 'కలలు కనండి.. వాటిని నిజం చేసుకోండి' అంటూ యువతకు ఇచ్చిన సందేశం ఇప్పటికీ ఒక ట్రెండ్ సెట్టర్ భారతరత్న కలాంకు పిల్లల మీద ఉన్న ప్రేమను, ఆ ప్రోత్సాహన్ని గుర్తించి ప్రపంచ దేశాలు కలాం పుట్టిన రోజు అక్టోబర్15ను 'ప్రపంచ విద్యార్థుల దినోత్సవం'గా నిర్వహిస్తున్నాయి. ఇది కలాం కే కాదు! భారతదేశ ప్రతి పౌరుడికి గర్వకారణం. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు నరసింహారెడ్డి, పర్వీన్, సబితా నరసయ్య గుర్రమ్మ, రవిచంద్ర, పీడి నరసింహారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

# మర్యాదపూర్వకంగా కలిసిన అసిస్టెంట్ సిటీ ప్లానర్ (ఏసిపి) నాగరాజు



ప్రొద్దుటూరు,అక్టోబర్ 15.అక్షర టైమ్స్:-
మునిసిపాలిటీ టౌన్ ప్లానింగ్ విభాగంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ (ఏసిపి) గా బదిలీపై వచ్చిన నాగరాజు నేడు స్థానిక నెహ్రూ రోడ్డులోని తెలుగుదేశంపార్టీ కార్యాలయానికి వచ్చి ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పట్టణంలో అక్రమ కట్టడాలు మాస్టర్ ప్లాన్ ప్రణాలికను అమలుచేస్తే ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయని వాటిమీద ప్రత్యేక దృష్టిని పెట్టాలని ఏసిపి అధికారికి ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి చెప్పారు.

# పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే







కమలాపురం,అక్టోబర్ 15,అక్షర టైమ్స్:-
కమలాపురం మండలం - కోగటం పంచాయతీలోనీ కంచెన్నగారి పల్లె నందు పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా కమలాపురం - పొట్లదుర్తి ఆర్ అండ్ బీ మెయిన్ రోడ్డు నుండి చిన్నపురెడ్డి పల్లె గ్రామం వరకు 22 లక్షల రూపాయలతో సీసీ రోడ్ల పనులకు కమలాపురం నియోజకవర్గం ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణ చైతన్య రెడ్డి శంకుస్థాపన చేశారు. ఉపాధి హామీ పని వర్కర్స్ తో మాట్లాడుతూ మీరు చేసిన పనుల వల్లే రోడ్లకు మరియు గోకులం షెడ్లకు ఈ నిధులు వచ్చాయని, ఇంతక ముందు కూడా నిధులు వచ్చేవి అని కానీ, వాటిని వేరే పనులకు ఉపయోగించేవారని, ఈ సారి అలా కాకుండా ఎక్కడి నిధులు అక్కడే ఉపయోగించి అభివృద్ధి చెయ్యాలనే మంచి ఉద్దేశ్యముతో ప్రభుత్వం ముందుకు వెళుతోంది అని, ఇంకా ఎక్కువ మంది ఉపాధి హామీ పనులకు వెళ్తే ఇంకా నిధులు ఎక్కువ వస్తాయని ఎమ్మెల్యే తెలియజేశారు. ఉపాధి హామీ వర్కర్స్ తమకు పని కల్పించడం లేదు అని ఫిర్యాదు చెయ్యగా, వెంటనే వాలకి పని కల్పించాలని, వాళ్ళని ఇబ్బంది పెట్టవద్దు అని, ఇబ్బంది పెడితే చర్యలు తప్పవని తెలియజేశారు. గ్రామములో త్రాగు నీటి సమస్య వుందని స్థానిక ప్రజానీకం తెలియజేయగా, నీటి సమస్యను తొందరగా పరిష్కరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమములో మండల ప్రభుత్వ అధికారులు, గ్రామ పంచాయితీ ప్రజలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

# వల్లూరు పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ

## జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఐ.పి.ఎస్



కమలాపురం,అక్టోబర్ 15.అక్షర టైమ్స్:-
జిల్లాలోని కమలాపురం, వల్లూరు పోలీస్ స్టేషన్ లను మంగళవారం జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు ఐ.పి.ఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ లోని రికార్డులను పరిశీలించారు. నమోదైన కేసుల్లో ఇన్వెస్టిగేషన్ ను ప్రోసిజర్ మేరకు చేస్తున్నారా లేదా అని ఆరా తీశారు. బహిరంగ మద్యపానం జరిగే ప్రదేశాలను గుర్తించి దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ఆయా ప్రదేశాలను పరిశుభ్రంగా చేయాలని జిల్లా ఎస్.పి సి.ఐ ఎస్.కె రోషన్ ను ఆదేశించారు. బహిరంగ మద్యపానం జరిగే ప్రదేశాలను క్రీడలకు అనువుగా తయారు చేసి యువతను షటిల్, వాలీబాల్, క్రికెట్ తదితర క్రీడలు ఆడేలా ప్రోత్సహిస్తే ఆయా ప్రదేశాల్లో బహిరంగంగా మద్యం సేవించేందుకు ఎవరూ సాహసించరని జిల్లా ఎస్.పి పేర్కొన్నారు. బహిరంగ మద్యపానం అరికట్టడం వల్ల నేరాల శాతం గణనీయంగా తగ్గిందన్నారు. కమలాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో పరిశ్రమలున్న నేపథ్యంలో ట్రాఫిక్ కు ఎలాంటి అంతరాయం కలగకుండా తగిన చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్.పి ఆదేశించారు. రోడ్డు భద్రత నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, హెల్మెట్, సీట్ బెల్ట్ ప్రాధాన్యత వాహనదారులు గుర్తించి వాహనాలు నడిపే సమయంలో వాటిని తప్పనిసరిగా ధరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రానున్న లోక్ అదాలత్ లో స్టేషన్ పరిధిలో పరిష్కరించదగ్గ కేసులను గుర్తించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వల్లూరు పరిధిలో పుష్పగిరి క్షేత్రం ఉన్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫిర్యాదు దారుల ఫిర్యాదులపై సరైన రీతిలో క్షుణ్ణంగా విచారణ జరిపి నిర్దిష్ట సమయంలో పరిష్కరించాలని ఆదేశించారు. స్టేషన్ లో సిబ్బంది విధులను గురించి జిల్లా ఎస్.పి అడిగి తెలుసుకున్నారు. మరింత సమర్థవంతంగా విధులు నిర్వహించేందుకు పలు సూచనలు చేశారు. పెండింగ్ కేసులు, పిటిషన్ విచారణపై సమీక్షించారు. కేసుల పరిశోధనలో సిబ్బందిని కూడా భాగస్వాములను చేసి వారిలో నైపుణ్యాలను పెంపొందించాలని సి.ఐ సి.ఐ ఎస్.కె రోషన్ కి సూచించారు. అసాంఘిక కార్యకలాపాలైన మట్కా, గ్యాంబ్లింగ్ లలో పాల్గొనేవారిపై బైండ్ ఓవర్ కేసులతో పాటు పి.డి యాక్ట్ ప్రయోగించేందుకు తగిన ప్రతిపాదనలు పంపాలని సి.ఐ ని ఆదేశించారు. కొత్తగా రూపొందించిన బి.ఎన్.ఎస్ చట్టాల మేరకు రికార్డులను నిర్వహించాలని ఆదేశించారు. పాత నేరస్థులు, సస్పెక్ట్ ల తో వ్యక్తిగతంగా మాట్లాడి వారి జీవన విధానం, డబ్బు ఎలా సంపాదిస్తున్నారో అడిగి తెలుసుకోవాలన్నారు. నేరాల్లో పాల్గొంటున్నారా లేదా అనే సమాచారాన్ని వారితో మాట్లాడి తెలుసుకోవాలని ఆదేశించారు. వారి కార్యకలాపాలపై నిఘా ఉంచాలన్నారు. ఎస్.హెచ్.ఓ లు జిల్లా పోలీస్ శాఖ రూపొందించిన చెక్ లిస్టు మేరకు ప్రతి కేసుకు సంబంధించిన వివరాలు సి.డి ఫైల్ లో ఉంచి దర్యాప్తు ప్రక్రియ సజావుగా జరిగేలా, దర్యాప్తు నైపుణ్యం పెంపొందించుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నేర సమీక్షా సమావేశంలో, ప్రతి రోజు తాము ఇచ్చే ఆదేశాలను క్రింది స్థాయి సిబ్బందికి తెలియచేయాలని ఆదేశించారు. ఆదేశాలకు అనుగుణంగా సిబ్బంది విధులు నిర్వర్తించేలా చూడాలని ఎస్.ఐ లను ఆదేశించారు. స్టేషన్ ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పారిశుధ్యంపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వారంలో ఒక రోజు పిటిక్ వర్క్ లో భాగంగా స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా ప్రతి రోజు గ్రామాలకు వెళ్లి రోజులో సగ భాగం ప్రజలతో ముఖాముఖి మాట్లాడి సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేసి ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలని ఆదేశించారు. ఆయా గ్రామాలలో అసాంఘిక కార్యక్రమాల కు పాల్పడే వారి కార్యకలాపాలపై నిఘా ఉంచాలని జిల్లా ఎస్.పి ఆదేశించారు. వివిధ కేసుల్లో పట్టుబడ్డ వాహనాలను వాహనాలను త్వరగా డిస్పోజ్ చేసేందుకు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా ఎస్.పి వెంట కడప డి.ఎస్.పి ఎ.వెంకటేశ్వర్లు, కమలాపురం సి.ఐ ఎస్.కె రోషన్, కమలాపురం ఎస్.ఐ ప్రతాప్ రెడ్డి, వల్లూరు ఎస్.ఐ సంజీవ రాయుడు, సిబ్బంది ఉన్నారు.

# కడప జిల్లా ఇన్ చార్జి మంత్రిగా సవిత



కడప,అక్టోబర్ 15.అక్షర టైమ్స్:-
వైఎస్సార్ కడప జిల్లా ఇన్చార్జ్ మంత్రిగా సవిత రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ ఎమ్మెల్యేగా గెలిచిన ఆమె బీసీ సంక్షేమం, చేనేత జౌళి శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఇకపై ఆమె కడప జిల్లాకు ఇన్ చార్జ్ మంత్రి గానూ వ్యవహరిస్తారు. ఇందులో భాగంగా జిల్లాలో జరిగే ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సవిత పర్యవేక్షిస్తారు.

## పశువైద్యశాల ఆకస్మిక తనిఖీ చేసిన వెటర్నరీ డిప్యూటీ డైరెక్టర్ రమణయ్య



సిద్ధవటం,అక్టోబర్15.అక్షర టైమ్స్:- మండల కేంద్రమైన సిద్ధవటం పశు వైద్యశాలను మంగళవారం వెటర్నరీ డిప్యూటీ డైరెక్టర్ రమణయ్య ఆకస్మిక తనిఖీ చేసి వెటర్నరీ వైద్యశాల సిబ్బంది వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగా ప్రతి ఉద్యోగి సమయపాలన దిశగా వైద్యశాలకు రావాలని పల్లె ప్రాంతాల్లో సిబ్బంది పాడి రైతులకు అందుబాటులో ఉండి తగు సలహాలు సూచనలు రైతులకు ఇవ్వాలని ఆయన అన్నారు. ఈనెల 16 వ తేదీ నుండి 31 వరకు జరిగే నట్టల నివారణ ప్రోగ్రాంలో ప్రతి ఒక్కరూ పాల్గొని నట్టల నివారణ పై రైతులకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మీదేవి, పశువైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ముగిసిన తలనీలాల వేలంపాట

- చాపాడు మండలానికి దక్కిన నిత్య పూజేశ్వర తలనీలాలు వేలం పాట
- వేలంపాట దక్కించుకున్న జి.రామకృష్ణ



సిద్ధవటం,అక్టోబర్ 15.అక్షర టైమ్స్:- మండలం వంతాటి పల్లె గ్రామ పంచాయతీ లంకమల్ల అడవుల్లో వెలిసిన శ్రీ నిత్యపూజేశ్వర స్వామి దేవస్థానం కార్తీక మాసం విడిదినాల్లో తలనీలాల వేలంపాట మంగళవారం రంగనాథ స్వామి ఆలయంలో వేలం పాట జరిగింది. చాపాడు మండలం పల్లవోలు గ్రామాలు చెందిన జి.రామకృష్ణ 2,3,5,000 వేల రూపాయలకు హెచ్చుదారుడుగా పాటను దక్కించుకున్నాడు. ఈ సందర్భంగా ఎండోమెంట్ ఈవో మోహన్ రెడ్డి మాట్లాడుతూ వేలంపాటలో 11 మంది పాల్గొనగా5 మంది సభ్యులు డిపాజిట్ కట్టారని హెచ్చు దారునిగా తలనీలాలు వేలం పాట జి.రామకృష్ణ దక్కించుకున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ రాజంపేట ఇన్స్పెక్టర్ జనార్ధన్, జ్యోతి, వెంకటసుబ్బా రెడ్డి, వంతాటి పల్లె గ్రామ ప్రజలు ఆలయ సిబ్బంది చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా అమ్మ పేరు మీద మొక్క నాటుదాం



మైదుకూరు,అక్టోబర్ 15.అక్షర టైమ్స్:- భారత ప్రభుత్వము, క్రీడా మంత్రిత్వ శాఖ, నెహ్రూ యువ కేంద్రం కడప శాఖ మరియు అమ్మ సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతి పురస్కరించుకొనిఅమ్మ పేరు మీద ఒక మొక్క నాటుదాం" (ఎక్ పేడ్ మా కె నామ్) కార్యక్రమం మైదుకూరు బద్వేల్ రోడ్ లో గల శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కాలేజ్ నందు నిర్వహించడం జరిగింది. ముందుగా మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాల సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అమ్మ సేవా సమితి అధ్యక్షులు వాగ్దాడం శివశంకర్ కాలేజీ విద్యార్థులతో ఉద్దేశించి మాట్లాడుతూ నేల తల్లిని సంరక్షించడంలో భాగంగా ప్రతి ఒక్కరూ మాతృమూర్తి అయినటువంటి అమ్మ పేరు మీద మొక్క నాటి వాటిని సంరక్షించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం కావాలని అన్నారు. ఈ సందర్భంగా జాతీయ సేవా పథకం అధికారి "శంకర్" మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గ్రామాల్లో చెట్లను విచక్షణ రహితంగా నరకడం వలన కలిగే అనర్థాలను ప్రజలకు వివరించాలన్నారు. అంతేకాకుండా గ్రామస్తుల సహకారంతో గ్రామంలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ కార్యాలయాలు, కాళీ మైదానం నందు పెద్ద ఎత్తున మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేయాలని అన్నారు. మాతృమూర్తి అయినటువంటి అమ్మ పేరు మీద మొక్క నాటుటకు 50 మంది కాలేజీ విద్యార్థులకు వివిధ రకాల మొక్కలను ఉచితంగా పంపిణీ చేసి, కళాశాల ఆవరణంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆదరణ సేవా సంస్థ నిర్వాహకులు కిన్నెర ప్రసన్నకుమార్, కళాశాల సిబ్బంది చంద్ర, పుల్లయ్య లు పాల్గొన్నారు. భారత ప్రభుత్వము, క్రీడా మంత్రిత్వ శాఖ, నెహ్రూ యువ కేంద్రం కడప శాఖ మరియు అమ్మ సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతి పురస్కరించుకొని "అమ్మ పేరు మీద ఒక మొక్క నాటుదాం" (ఎక్ పేడ్ మా కె నామ్) కార్యక్రమం మైదుకూరు బద్వేల్ రోడ్ లో గల శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కాలేజ్ నందు నిర్వహించడం జరిగింది. ముందుగా మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాల సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అమ్మ సేవా సమితి అధ్యక్షులు వాగ్దాడం శివశంకర్ కాలేజీ విద్యార్థులతో ఉద్దేశించి మాట్లాడుతూ నేల తల్లిని సంరక్షించడంలో భాగంగా ప్రతి ఒక్కరూ మాతృమూర్తి అయినటువంటి అమ్మ పేరు మీద మొక్క నాటి వాటిని సంరక్షించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం కావాలని అన్నారు. ఈ సందర్భంగా జాతీయ సేవా పథకం అధికారి "శంకర్" మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గ్రామాల్లో చెట్లను విచక్షణ రహితంగా నరకడం వలన కలిగే అనర్థాలను ప్రజలకు వివరించాలన్నారు. అంతేకాకుండా గ్రామస్తుల సహకారంతో గ్రామంలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ కార్యాలయాలు, కాళీ మైదానం నందు పెద్ద ఎత్తున మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేయాలని అన్నారు. మాతృమూర్తి అయినటువంటి అమ్మ పేరు మీద మొక్క నాటుటకు 50 మంది కాలేజీ విద్యార్థులకు వివిధ రకాల మొక్కలను ఉచితంగా పంపిణీ చేసి, కళాశాల ఆవరణంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆదరణ సేవా సంస్థ నిర్వాహకులు కిన్నెర ప్రసన్నకుమార్, కళాశాల సిబ్బంది చంద్ర, పుల్లయ్య లు పాల్గొన్నారు.

## సజావుగా ఇసుక పంపిణీ చేయాలి

### ఈ నెల 16 తేదీ నుండి ఆన్లైన్ మరియు ఆఫ్ లైన్ బుకింగ్ ద్వారా ఇసుకను బుక్ చేసుకోవచ్చు

### జిల్లా కలెక్టర్ శంకర్ లోతేటి



కడప,అక్టోబర్ 15.అక్షర టైమ్స్:- జిల్లాలోని స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లాలో ఇసుక పంపిణీ పై సంబంధిత అధికారులతో, ఇసుక ఏజెన్సీ ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అందరికీ అందుబాటులో ఇసుకను అందించాలని ప్రభుత్వానికి, జిల్లాకు ప్రతిష్టలు తీసుకురావాలని చెప్పారు. జిల్లాలో 7 ఇసుక రీచ్ లలో ఇసుక అందుబాటులోకి తీసుకొచ్చామని అన్నారు. పెల్లి మర్రి మండలం పరిధిలోని నందిమండలం, కొత్త గంగిరెడ్డిపల్లి, కొండూరు, మాచనూరు, వల్లూరు మండలంలోని పైడి కాలువ, కొండాపురం మండలంలోని బెడుదూరు, చక్రాయపేట మండలంలోని మారెళ్ళ మడక ఇసుక రీచ్ లలో ఈనెల 16 తేదీ నుండి ఆన్లైన్ మరియు ఆఫ్ లైన్ బుకింగ్ ద్వారా ఇసుకను బుక్ చేసుకోవచ్చునని చెప్పారు. ఆన్లైన్ ద్వారా ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, ద్వారా ఆఫ్ లైన్ మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు చేసుకోవచ్చు అన్నారు. ఆఫ్ లైన్ ద్వారా రీచ్ వద్దకే వినియోగదారుడు వెళ్లి బుక్ చేసుకోవచ్చు అని చెప్పారు. ఇందుకు సంబంధించి వినియోగదారుడు సొంత వాహనం లేదా ప్రభుత్వం వారు ఏర్పాటు చేసిన వాహనంలో ఇసుకను తీసుకోపోవచ్చునన్నారు. ఇందులో ఇసుకను 50 శాతం ఆన్లైన్ కు, 50 శాతం ఆఫ్ లైన్ కు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఈ బుకింగ్ సంబంధించిన పంపిణీలో ఏపీ మేనేజ్మెంట్ యాప్ సిస్టంలో చేసుకోవచ్చు అన్నారు. ప్రతి లావాదేవీలు ఆన్లైన్ ద్వారానే జరుగుతుందన్నారు. గ్రామ సచివాలయ స్టాక్ ఇన్చార్జిలు బుకింగ్ మరియు డెలివరీలు నిర్వహిస్తారని అన్నారు. ఇందుకు వినియోగదారుడు ఆధార్ కార్డు, మొబైల్ నెంబరు, లోకేషన్ ఫోటోను తీసుకువెళ్లాలని చెప్పారు. వినియోగదారుడు ఏ వాహనం ఎంచుకుంటారో తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, జిల్లా మైన్స్ అధికారి సూర్యచంద్రరావు, ఆర్ ఐ విమలమ్మ, తాత్కాలిక ఏజెన్సీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ని ఆదర్శంగా తీసుకోని అమ్మ పేరు మీద మొక్క నాటుదాం కార్యక్రమం ప్రారంభించిన ఆర్.డి.ఓ జి.బాను





పులివేందుల,అక్టోబర్ 15.అక్షర టైమ్స్:- మునిసిపల్ పరిధిలోని ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాల లో నెహ్రూ యువ కేంద్రం, కళాశాల జాతీయ సేవా పథకం, స్నేహిత అమృత హస్తం సేవాసమితి ల సంయుక్త ఆధ్వర్యంలో మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఆర్ డి ఓ భాను శ్రీ, కళాశాల డీన్ మాధవ, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు లు ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కళాశాల ఆవరణలో అమ్మ పేరు మీద ఒక మొక్క నాటుదాం కార్యక్రమంలో భాగంగా ఆర్ డి ఓ భాను శ్రీ మొక్కలు నాటి, నీరు పోసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ అధికారిణి నివేదిత, జయమ్మ,అరుణ,నజ్మా,ఫిజికల్ డైరెక్టర్ రాజశేఖర్,సాయి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పండుగ, ఒక మహా యజ్ఞం

### -మాజీ మార్కెట్ చైర్మన్ సయ్యద్ జవహర్ భాష



సిద్ధవటం,అక్టోబర్15.అక్షర టైమ్స్:- పల్లె ప్రాంతాలు అభివృద్ధి ధ్యేయంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పల్లె పండుగ ఒక మహా యజ్ఞంగా జరుగుతుందని మాజీ మార్కెట్ చైర్మన్ సయ్యద్ జవహర్ భాష తెలియజేశారు మండల కేంద్రమైన సిద్ధవటం గ్రామపంచాయతీలో మినీ గోగులం శంకుస్థాపన కార్యక్రమానికి మంగళవారం ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాలు అభివృద్ధి చెందే విధంగా ఉపాధి హామీ నిధులు ద్వారా పల్లె పండుగ వారోత్సవాలు భాగంగా బర్రెల రేకుల షెడ్డు నిర్మాణానికి, మోడం వెంకటరత్నంకు 2,30 వేల రూపాయలు మేకల షెడ్డు నిర్మాణానికి కూన విజయభాస్కర్ 2,30, నిధులు మంజూరు కావడం హర్షించదగ్గ విషయమని ఆయన అన్నారు గత ప్రభుత్వంలో గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు లేవని మా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్వయంకృషితో కొంతమందికి జీవనాధారంగా ఇలాంటి పనులు చేయడం సంతోషకరమైన విషయమని ఆయన అన్నారు ఈనెల 14 నుండి 20 తేది వరకు ఏడు రోజులు పాటు మండల పరిధిలో ఉన్న అన్ని పల్లె ప్రాంతాల్లో మహా యజ్ఞంగా ఈ కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యశాల డిప్యూటీ డైరెక్టర్ రమణయ్య, మండల అభివృద్ధి అధికారి ఫణి రాజకుమారి, పశువైద్యశాల వైద్యాధికారి లక్ష్మీదేవి ఏపీవో నరసింహులు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ భారతి తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్లను విధులలోకి తీసుకుని పెండింగ్ లో ఉన్న జీతాలు ఇవ్వాలి

### ఎంపీడీఓ కు వినతిపత్రం అందజేసిన ఆంధ్రప్రదేశ్ గ్రామ, వార్డు అసోసియేషన్ వాలంటీర్లు





నందలూరు,అక్టోబర్ 15.అక్షర టైమ్స్:- ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు వాలంటీర్స్ అసోసియేషన్ వాలంటీర్లు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి లాగా పని చేస్తూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందిస్తున్న వాలంటీర్లను ఎన్డీఏ కూటమి ఎన్నికల్లో వాలంటీర్లకు ఉద్యోగ భద్రత కలిగిస్తామని. వాలంటీర్లకు 10000వేల రూపాయలు గౌరవ వేతనం ఇస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని నాలుగు నెలల ఎన్డీఏ పాలనలో వాలంటీర్లకు జీతాలు ఉద్యోగ భద్రత గానీ కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేస్తూ ఇప్పటికైనా వాలంటీర్లకు పెండింగ్ లో ఉన్న జీతాలు, ఉద్యోగ భద్రత కల్పిస్తూ 10000 రూపాయలు, గౌరవ వేతనాన్ని తక్షణమే మంజూరు చేసి వాలంటీర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ నందలూరు మండల వాలంటీర్లు ఎంపీడీవో కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో స్పందించి వినతి పత్రాన్ని సంబంధిత ఉన్నాతాధికారులకు పంపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ వాలంటీర్లు సాయి కృష్ణ, సుబ్రమణ్యం రెడ్డి, కమాల్, సుధీర్ ,సునీల్, సుధా అబ్దుల్ రెహమాన్, మహిళా వాలంటీర్లు సుధారాణి, పావని నూతన, ఉమామహేశ్వరి మాణిక్యమ్మ, జ్యోతి, సుజిత, కవిత తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ ఆర్.జే.డి అవినీతి ఆరోపణలపై విచారణ జరపాలి

### ఏ.ఐ.ఎస్.బి జిల్లా కన్వీనర్ సగిలి రాజేంద్ర ప్రసాద్




కడప,అక్టోబర్ 15.అక్షర టైమ్స్:- ఇంటర్మీడియట్ ఆర్.జే.డి పై వస్తున్న అవినీతి ఆరోపణలపై విచారణ జరిపి చర్యలు తీసుకొని రెగ్యులర్ ఆర్.జే.డి ని నియమించాలని డిమాండ్ చేస్తూ కడప ఇంటర్మీడియట్ ఆర్.జే.డి ఆఫీసు ఎదుట ఏ.ఐ.ఎస్.బి ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏ.ఐ.ఎస్.బి జిల్లా కన్వీనర్ సగిలి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ రాయలసీమ జోన్ 4 ఇంటర్మీడియట్ ఆర్.జే.డి పై అనేక అవినీతి ఆరోపణలు వస్తున్నాయని ముఖ్యంగా జిల్లాలో ఇంటర్మీడియట్ కళాశాలల్లో పనిచేస్తున్న లైబ్రరీ, టైపిస్ట్, కాంట్రాక్టు లెక్చరర్స్ బదిలీలలో నిబంధనలు పాటించకుండా అనేక అక్రమాలకు పాల్పడ్డారని వారు అన్నారు. ఆర్.జే.డి రవి గతంలో ఆర్.ఐ.ఓ గా, డి.వి.ఈ.ఓ గా పని చేసిన సమయంలో కూడా అనేక అక్రమాలకు పాల్పడ్డారని తెలిపారు. జిల్లాలో అన్ని పదవుల్లో పనిచేసి ఇంటర్మీడియట్ వ్యవస్థను శాశిస్తూ అధికారులను మ్యానేజ్ చేస్తూ అనేక అక్రమాలకు పాల్పడుతున్నారని వారు అన్నారు. జిల్లాలో అవినీతి అధికారికి కేరాఫ్ అడ్రెస్స్ గా ఆర్.జే.డి నిలిచారని వారు తెలిపారు. ఆర్.జే.డి అవినీతి గురించి జిల్లాలో ఏ ప్రయివేట్ జూనియర్ కళాశాల యాజమాన్యాన్ని అడిగిన కథలు కథలు గా చెబుతారని వారు తెలిపారు. ప్రతి సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో జిల్లా చివరి స్థానంలో వస్తుందని జిల్లాలో అక్రమ వసూళ్లపై ఉన్న శ్రద్ధ మెరుగైన ఫలితాలు సాధించడం పై లేదని వారు తెలిపారు. ఇప్పటికైనా ఇంటర్మీడియట్ అధికారులు స్పందించి ఆర్.జే.డి అవినీతి ఆరోపణలపై విచారణ జరిపి చర్యలు తీసుకొని రెగ్యులర్ ఆర్.జే.డి ని నియమించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చెప్పడతామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో ఏ.ఐ.ఎస్.బి నగర అధ్యక్షులు అజ్మతుల్లా, నగర నాయకులు చరణ్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లె ప్రాంతాలు అభివృద్ధి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తోనే సాధ్యం

### తెలుగుదేశం పార్టీ యువ నాయకులు దారపునేని రాజా నాయుడు






సిద్ధవటం,అక్టోబర్ 15.అక్షర టైమ్స్:- పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమంలో మంగళవారం జంగాలపల్లె గ్రామంలో తెలుగుదేశం పార్టీ రాజంపేట నియోజకవర్గ యువ నాయకులు దారపునేని రాజనాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమిష్టి కృషితో, ఏపీ రాష్ట్రాన్నిఅభివృద్ధి ధ్యేయంగా ఎన్డీఏ ప్రభుత్వం అభివృద్ధి పథంలో దూసుకెళుతుందని పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు పల్లె ప్రాంతాలు అభివృద్ధి చెందే విధంగా ఒక రూపకల్పనగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఒక విజన్ గల నాయకత్వం కలిగిన పరిపాలనలో ముందుకు వెళ్తున్నారని గ్రామీణ పట్టణ అభివృద్ధి శాఖ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మార్క్ పల్లెల్లో అప్పుడే కనిపిస్తూ ఉందని ఉపాధి హామీ నిధులతో భాగంగా జంగాలపల్లి గ్రామపంచాయతీలో ముసలి ఓబుల్ రెడ్డి అనే రైతుకు బర్రెల రేకుల షెడ్డు నిర్మాణానికి 2,30 నిధులు సమకూర్చడంమరియుముసలి సుబ్బమ్మ అనే మహిళ రైతుకు పాడి పశువుల రైతుల రేకుల షెడ్డు నిర్మాణానికి1,85 రూపాయలు సమకూర్చడంఇవన్నీ కూడా రైతుల కుటుంబాలకు ఎంతో లాభ సాటిగా ఉన్నాయని గత ప్రభుత్వంలో ఉపాధి హామీ పనులు ఎవరికి ఎటువంటి లాభ సాటి లేకుండా ప్రభుత్వ ఖజానా దుర్వినియోగం అయిపోయిందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారాలతో రైతులకు లాభసాటిగా ఇలాంటి కార్యక్రమాలు చేయడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి ఫణి రాజకుమారి, ఏపీవో నరసింహులు, పంచాయతీరాజ్ ఏఈ,నాగరాజు, గ్రామ మహిళా సర్పంచ్ వెంకటమ్మ, వర్క్ ఇన్స్పెక్టర్ అతి కారి వెంకటరమణ, తెలుగుదేశం పార్టీ నేతలు నాగభూషణం, అయ్యప్ప, నాయుడు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఈ పంట నమోదు పై సామాజిక తనిఖీలుఅగ్రికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ నాగరాజు



బద్వేల్,అక్టోబర్ 15.అక్షర టైమ్స్:-వ్యవసాయ డివిజన్ పరిధిలోని సిద్ధవటం మండలం వంతాటి పల్లె రైతు సేవా కేంద్రంలో 2024 సీజన్ కు సంబంధించి ఈ పంట నమోదు పై తనిఖీ నిమిత్తం గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అగ్రికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ నాగరాజు మాట్లాడుతూ గ్రామసభలో ఏమైనా సందేహాలు ఉంటే ఫిర్యాదు ఇవ్వాలని ఆయన రైతులకు తెలియజేశారు. పంట సాగు లేకున్నా ఇతర వివరాలు తప్పుగా నమోదు చేసిన స్థానిక రైతు సేవ కేంద్రంలో ఫిర్యాదు చేయవచ్చని తెలియజేశారు. రైతు సేవ సిబ్బంది రైతులకు అందుబాటులో ఉంటూ సీజన్లో పండించే పంటలకు సలహాలు సూచనలు ఇవ్వాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏవో రమేష్ రెడ్డి రైతు సేవ కేంద్ర సహాయకులు మేకల ప్రేమ్ కుమార్, టి లక్ష్మీదేవి, శివకుమార్, శిరీష, మౌనిక, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ లక్ష్యంగా బిజెపి సభ్యత్వం







రాజంపేట అక్టోబర్ 15.అక్షర టైమ్స్:-

పట్టణ,వివిధ ప్రాంతాలల్లో బిజెపి ఆధ్వర్యంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆన్లైన్ ద్వారా రాజంపేట ప్రజలకు నరేంద్ర మోడీ అభిమానులకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నంద్యాల జిల్లా ఇన్చార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు తెలియజేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇన్చార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రతి 6 సంవత్సరాలకు ఒకసారి జరుగుతుందని దాంట్లో భాగంగా దేశవ్యాప్తంగా బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. రాజంపేట అసెంబ్లీలో ఇప్పటికే సుమారు 15 వేల సభ్యత్వం చేయడం జరిగిందని ప్రజలు బిజెపి పట్ల ఆకర్షితులై బిజెపి సభ్యత్వం స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆన్లైన్ ద్వారా తీసుకుంటున్నారని వారన్నారు నరేంద్ర మోడీ గారు 2047 నిక్షిత్ భారత లక్ష్యంగా పనిచేస్తున్న సందర్భంగా వారికి మద్దతుగా అధిక సంఖ్యలో మనందరం సభ్యత్వం తీసుకొని మద్దతు ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి హరిప్రసాద్, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి వివి రమణ, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి సూర్యచంద్ర, బిజెపి మాజీ మండల అధ్యక్షురాలు ప్రభావతి, బిజెపి నాయకులు పవన్, శ్రీనివాసులు, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ గోవింద రెడ్డి పార్టీ ఆఫీస్ లో ఘనంగా ఎపిజే అబ్దుల్ కలామ్ జయంతి వేడుకలు



పోరుమామిళ్ల,అక్టోబర్ 15.అక్షర టైమ్స్:-

పోరుమామిళ్లలోని పార్టీ ఆఫీస్ లోఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి తెలియజేస్తూ భారత మాజీ రాష్ట్రపతి, దేశరక్షణ వ్యవస్థకు అణుశక్తిని జోడించిన మిసైల్ మ్యాన్, క్షిపణిశాస్త్ర విజ్ఞాన రంగంలో చిరస్మరణీయ సేవలు అందించిన భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గారి జయంతి సందర్భంగా ఆ మహనీయుని సేవలు స్మరించుకుంటూ ఆయన స్మృతికి నా ఘన నివాళులు. భావితరాలకు ఉజ్వల భవిష్యత్తు అందించాలన్న తపనతో "కలలు కనండి, వాటిని సాకారం చేసుకోండి" అంటూ ఆయన ఇచ్చిన సందేశాలు యువతకు స్ఫూర్తిదాయకంగా నిలిచియున్నారు.

# ఇసుక రీచ్లు ఏర్పాటుకు మా ప్రాంతం అనువైనది కాదు వీఆర్డిఎస్ సురేంద్రరెడ్డి



వీరబల్లి,అక్టోబర్ 15.అక్షర టైమ్స్:-

మండల పరిధిలోని మాండవ్య నదిలో ఇసుక రీచ్చులు ఏర్పాటుకు అనువైన ప్రాంతం కాదని విఆర్డిఎస్ సురేంద్రరెడ్డి మంగళవారం ఎమ్మార్వో శ్రావణికి వినతిపత్రం అందజేశారు. నదికి ఇరువైపుల మంచి నీటి బోర్లు, రైతుల బోర్లు వున్నాయని ఇక్కడ ఇసుక తరలిస్తే భూగర్భ జలాలు అడుగంటిపోయి నీటి సమస్యలు ఎదురయ్యే అవకాశముందని తెలిపారు. గతంలో వచ్చిన వరదల్లో ఇసుక కొట్టుకొని పోయి ఇపుడే పంటలకు నీరు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, గతంలో జెసి గారు ఇక్కడి ప్రాంతాన్ని పరిశీలించి ఇక్కడ ఇసుక రేవులకు ఈ ప్రాంతం అనువైనది కాదని తెలిపారు. ఇప్పుడు ప్రభుత్వం మళ్లీ ఇసుక రీచ్ల ఏర్పాటుకు ఇక్కడి ప్రాంతాల్లో పరిశీలిస్తున్నారని తెలియడంతో పోలు చెన్నారెడ్డిగారి పల్లి, కమ్మ పల్లి, వొంగిమళ్ల గ్రామస్తులు సంతకాలు సేకరించి మా ప్రాంతం లో ఇసుక రేవులు వద్దంటూ ఎమ్మార్వోకి విన్నవించుకున్నారు.

# మద్యం ఆదాయం పైన పెట్టిన దృష్టి సూపర్ సిక్స్ పథకాలు

- ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి ప్రజల పక్షాన వైఎస్ఆర్ సిపి ఎప్పటికీ నిలుస్తుంది
- వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి

రాయచోటి,అక్టోబర్ 15.అక్షర టైమ్స్:-



వైఎస్ఆర్ సిపి జిల్లా కార్యాలయంలో మాజీ ఎంఎల్ఏ లు కొరముట్ల శ్రీనివాసులు, చింతల రామచంద్రా రెడ్డి, రెడ్డెప్పగారి రమేష్ కుమార్ రెడ్డి, వైఎస్ఆర్ సిపి మదనపల్లె ఇంచార్జి నిస్సార్ అహమ్మద్, మాజీ ఎం ఎల్ సి నరేష్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, జెడ్పిటిసి వెంకటేశ్వర రెడ్డి, గాలివీడు మండల కన్వీనర్ యదుభూషన్ రెడ్డిలతో కలసి ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, వైఎస్ఆర్ సిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమరనాథ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి లు మీడియా సమావేశం నిర్వహించారు. ఎంపీ మిథున్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉచితంగా ఇసుక ఎక్కడా లభించడం లేదని ఎంపీ మిథున్ రెడ్డి అన్నారు. జగన్ ప్రభుత్వంలో రాష్ట్ర ఖజానాకు కనీసం డబ్బులైనా వచ్చేవని, ఇప్పుడు అదికూడా లేదన్నారు. కూటమి ప్రభుత్వంలో ఇసుక ధర రెండింతలు పెరిగిందన్నారు. ఎన్నికల్లో ఉచితంగా ఇసుకను ఇస్తామంటూ చంద్రబాబు ప్రగల్భాలు పలికి ఇప్పుడు ప్రజలను మోసాగిస్తున్నారన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ కూటమి ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయక ప్రజలను మోసాగిస్తున్న కూటమి ప్రభుత్వం ఆకేపాటి అమరనాథరెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం, పార్టీ కార్యక్రమాల నిర్వహణలో అన్నమయ్య జిల్లాను సమిష్టి కృషితో ఆదర్శంగా నిలుపుతామని వైఎస్ఆర్ సిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, రాజంపేట ఎంఎల్ఏ ఆకేపాటి అమర నాథ రెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు మాసాలవుతున్నా ఇచ్చిన హామీల అమలుపై దృష్టి సారించడం లేదని ధ్వజమెత్తారు. ఎన్నికల సమయంలో వైఎస్ఆర్ సిపి ప్రభుత్వం కన్నా అధికంగా సంక్షేమం, అభివృద్ధి చేస్తామని బూటకపు హామీలు ఇచ్చి పబ్బం గడుపుకుని ప్రజలను మోసగిస్తున్నారన్నారు. చంద్రబాబు మాటలు విని తాము మోసపోయామని, ముఖ్యమంత్రిగా జగన్ ఉండి ఉంటే మాకు ఇప్పటికే ఎన్నో సంక్షేమ పథకాలు అందేవని ప్రజలు బాహాటంగా చెప్పుకుంటున్నారన్నారు. అప్పట్లో ఇసుక, మద్యంపై చంద్రబాబు దుష్ప్రచారం చేశారన్నారు. ఇప్పుడు ఇసుక ధరలు రెట్టింపు అయ్యాయన్నారు. అందుబాటులో ఇసుక లేక గృహ నిర్మాణ దారులు, భవన నిర్మాణ కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు. కూటమి నేతలు సిండికేట్ గా ఏర్పడి మద్యం అమ్మకాలను అధిక రేట్లకు అమ్మడానికి సిద్ధమవుచున్నారన్నారు. డైవెర్షన్ రాజకీయాలు చంద్రబాబుకే చెల్లు అని వారు దుయ్యబట్టారు. తిరుమల లడ్డూలో కల్తీ జరగకున్నా కానీ, విజయవాడ వరదలు, ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో వచ్చిన వ్యతిరేకతపై ప్రజల దృష్టి మరల్చేందుకు లడ్డూ అంశాన్ని దుష్ప్రచారం చేశారన్నారు. కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేఖత గడికోట శ్రీకాంత్ రెడ్డి కూటమి ప్రభుత్వానికి ఇప్పటికే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని, ప్రజలే రోడ్లపైకి వచ్చి నిలదీసే పరిస్థితులు ఏర్పడ్డాయని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. నిత్యావసర సరుకుల ధరలు రెట్టింపు అయ్యాయన్నారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా ప్రజల పక్షాన నిలబడే పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు.

# పోరాటాల ద్వారానే సమస్యల పరిష్కారం యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదన విజయకుమార్





బద్వేల్,అక్టోబర్ 15.అక్షర టైమ్స్:-

బద్వేల్లో పోరాటాల ద్వారా మాత్రమే సమస్యలు పరిష్కారం అవుతాయని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదన విజయకుమార్ స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన యుటిఎఫ్ బద్వేలు ప్రాంతీయ మండలాల మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాదన విజయ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కావాలంటే పోరాటాలే ఏకైక మార్గమన్నారు. ఉద్యమాలు, పోరాటాలు లేకుండా ఏ ఒక్క సమస్య పరిష్కారం కాలేదని పేర్కొన్నారు. పాలకులు విద్యారంగం పట్ల సవతి తల్లి ప్రేమను చూపిస్తున్నారని ఆరోపించారు. పాలకుల విధానాల ఫలితంగా విద్యారంగం అస్తవ్యస్తంగా తయారయ్యిందని విమర్శించారు. ఉద్యోగులు ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న పెన్షన్ హక్కును సైతం పాలకులు, కాలరాశారని ఆరోపించారు. 2004 సంవత్సరం తర్వాత ఉద్యోగ నియామకాలు పొందిన వారికి పాత పెన్షన్ స్థానంలో కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం విధానాన్ని ప్రవేశపెట్టారన్నారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని రెండు దశాబ్దాలుగా ఉద్యోగులు పోరాటాలు చేస్తున్నా పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదని దుయ్యబట్టారు. తాము అధికారంలోకి వస్తే సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని మాట ఇచ్చిన గత ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట తప్పి సిపిఎస్ కంటే దుర్మార్గపూరితమైన జిపిఎస్ విధానాన్ని ప్రవేశపెట్టిందని ఆరోపించారు. ఉద్యోగులకు మెరుగైన వేతనాలను ఇస్తామని మాట ఇచ్చి 11వ పిఆర్సి లో ఉన్న వేతనాల్లో కోత విధించి ఉద్యోగ, ఉపాధ్యాయులను నిలువునా దగా చేశారని ఆరోపించారు. గత వైసిపి ప్రభుత్వం ఉద్యోగుల పట్ల కక్షపూరితంగా వ్యవహరించిందని, అందులో భాగంగానే ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన 25 వేల కోట్ల ఆర్థిక బకాయిలను సైతం చెల్లించలేదని ఆరోపించారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేసే సాకుతో జీవో 117ను ప్రవేశపెట్టి ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఉద్యోగ, ఉపాధ్యాయులకు అనేక హామీలు ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఉద్యోగుల అండదండలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి నాలుగు మాసాలు అవుతున్నా ఉద్యోగుల సమస్యల పట్ల దృష్టి సారించలేదన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే 117 జీవోను రద్దు చేస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వ పెద్దలు మీనమేషాలు లెక్కిస్తున్నారని విమర్శించారు. సిపిఎస్, జిపిఎస్ విధానాలను రద్దు చేస్తామని ఎన్నికలకు ముందు ప్రకటించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదన్నారు. ఆర్థిక బకాయిల చెల్లింపుల పట్ల కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధి కనపరచడం లేదని ఆరోపించారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల విషయంలో కూటమి ప్రభుత్వం సైతం గత ప్రభుత్వ విధానాలనే అనుసరిస్తున్నదని ఆయన ఆరోపించారు. 2023 జూలై ఒకటో తేదీ నుండి 12వ పిఆర్సిని అమలు చేయాల్సి ఉందన్నారు. గత ప్రభుత్వం నియమించిన 12వ పిఆర్సి చైర్మన్ డాక్టర్.మన్మోహన్ సింగ్ తన బాధ్యతలకు రాజీనామా చేసినందున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నూతన చైర్మన్ ను నియమించాలని, పిఆర్సి అమలయ్యే వరకు 30 శాతం మధ్యంతర భృతిని చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన అన్ని రకాల ఆర్థిక బకాయిలను తక్షణమే చెల్లించడంతోపాటు పెండింగ్ విడుదల చేయాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి ఇచ్చిన హామీ మేరకు సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భవిష్యత్తులో పోరాటాలు చేపట్టాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎస్.ఓబుల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి డి.గురు ప్రసాద్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు టి.శివ ప్రసాద్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని, యుటిఎఫ్ బద్వేలు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.దేవానందం, కె.సుధాకర్, గోపవరం మండలం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వీర దాసరి క్రిస్టఫర్, వి.కృష్ణుడు, అట్లూరు మండల అధ్యక్షుడు సి.కంచిరెడ్డి, భి.మఠం మండల అధ్యక్షుడు కె.ఈశ్వరయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎస్.సుబ్బరాజా, పి.శ్రీనివాసులరెడ్డి, పి.చక్రపాణి, ఎం.వెంకటసుబ్బయ్య, పి.తిరుపాల్ రెడ్డి, ఎస్.గౌస్ బాషా, ఎం.రామచంద్ర, ఎ.గుర్రయ్య, ఎం.నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు





**- సిమెంటు రోడ్డు నిర్మాణానికి భూమి పూజ**

**- రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

సంబేపల్లి,అక్టోబర్ 15.అక్షర టైమ్స్:-

నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో సిమెంటు రోడ్లు, డ్రైనేజీ కాలవలు ఏర్పాటు చేసి గ్రామాలను అభివృద్ధి చేయడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం సంబేపల్లి మండలం, ఎర్రగుంట్ల గ్రామం పిఎన్ కాలనీలో సిసి రోడ్ నిర్మాణానికి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ పల్లెల్లో అభివృద్ధిని కాంక్షిస్తూ ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు ఏడు రోజులపాటు పల్లెపండుగ వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. పల్లెపండుగ వారోత్సవాల్లో భాగంగా గ్రామాల్లో త్రాగునీరు, విద్యుత్తు, రహదారులు, డ్రైనేజ్ వంటి మౌలిక సదుపాయాల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున పల్లెపండుగ వారోత్సవాలను నిర్వహిస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 4500 కోట్లతో 30 వేల పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. దీంతో ప్రతి గ్రామంలో నూతన శోభ సంతరించుకోనుందన్నారు. ఇప్పుడు శంకుస్థాపనలు చేసిన పనులన్నింటినీ సంక్రాంతి నాటికి పూర్తి చేసేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు. ప్రభుత్వం పల్లెలకు పూర్వవైభవం తెచ్చేందుకే పల్లె పండుగ పేరుతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. రాబోయే రోజులలో ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు కొబ్బరికాయ కొట్టి సిమెంటు రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీ ప్రత్యేక చొరవతో కువైట్ లో అనుమానాస్పదంగా మృతి చెందిన కంపా వీరాంజనేయులు మృతదేహాన్ని ఇండియాకు తరలింపు

అన్నమయ్య జిల్లా,అక్టోబర్ 15.అక్షర టైమ్స్:-



ఎస్పీ సార్ కి ఎప్పటికీ రుణపడి ఉంటామన్న మృతుని కుటుంబ సభ్యులు రాయచోటి, జీవనోపాధి నిమిత్తం సుండుపల్లె మండలం గడ్డమీదపల్లె గ్రామ నివాసి కంపా వీరాంజనేయులు కువైట్ లో అనుమానాస్పదంగా మృతి చెందాడని మృతుడి మరదలు కంపా లలిత, మృతుడి పిల్లలు విష్ణువర్ధన్-గోవర్ధన్ లు , జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ ని కలిసి మృతదేహాన్ని స్వదేశానికి రప్పించాలని విన్నవించుకున్నారు, తక్షణమే స్పందించిన జిల్లా ఎస్పీ సంబంధిత అధికారులతో మాట్లాడి పేపర్ పనులను పూర్తి చేపించి, మృతదేహాన్ని ఆయన కుటుంబ సభ్యులు చివరి చూపు చూసేందుకు స్వగ్రామానికి రప్పించారు. మృతదేహం వెంట కువైట్ లో ఉన్న మృతుని భార్య చెన్నకేశవులమ్మ, మృతుని తమ్ముడు కంపా రమణలు స్వగ్రామం చేరుకుని కుటుంబ సభ్యులతో కలిసి దహన సంస్కారాలు పూర్తి చేశారు. వివరాల్లోకి వెళితే సుండుపల్లి మండలం గడ్డమీదపల్లి ఎరుకల కాలనీకి చెందిన కంపా వీరాంజనేయులు కొన్ని సంవత్సరాల కిందట తన భార్య చెన్నకేశవులమ్మను తీసుకొని జీవనోపాధి నిమిత్తము కువైట్ కు వెళ్లారు, అక్కడే ఓ ఇంట్లో పని చేస్తూ ఉండేవారు, కంపా వీరాంజనేయులు డ్రైవర్ గా, వారి భార్య కువైట్ సేట్ ఇంట్లో పనిమనిషిగా ఒకే ఇంట్లో పని చేస్తూ రెండు సంవత్సరాలకు ఒకసారి స్వగ్రామానికి వస్తూ పోతూ ఉండేవారు. ఈ క్రమంలో కువైట్ సేటు పెద్ద కుమారుడుతో తన భర్త వీరాంజనేయులు బయటకు వెళ్లాడని ఇంతవరకు ఇంటికి తిరిగి రాలేదని, కువైట్ దేశంలో ఇండియా ఎంబసీలో వాలంటరీగా పనిచేస్తున్న పెనగలూరు మండలం కు చెందిన జిలకర మురళితో కంపా చెన్నకేశవులమ్మ మాట్లాడగా ఆయన చుట్టుపక్కల వారిని విచారించి మీ భర్త చనిపోయాడని ఫార్మిహి హాస్పిటల్ లో మృతదేహం ఉందని చెప్పాడని ఆవేదన చెందారు. ఇండియాలో ఉన్న కుటుంబ సభ్యులకు కంపా వీరాంజనేయులు మరణవార్త తెలియడంతో మృతదేహాన్ని స్వగ్రామానికి రప్పించాలని కుటుంబ సభ్యులు జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ ని కలిసి విన్నవించుకున్నారు, ఎస్పీ గారు వెంటనే ప్రత్యేక చొరవ తీసుకొని మృతదేహాన్ని ఇండియాకు రప్పించారు. ఎస్పీ వెంటనే చొరవ తీసుకుని కంపా వీరాంజనేయులు



మృతదేహాన్ని ఇండియాకు రప్పించినందుకు జిల్లా ఎస్పీ కి, జిల్లా పోలీసు శాఖకు ఎప్పటికీ రుణపడి ఉంటామని కంపా వీరాంజనేయులు కుటుంబ సభ్యులు జిల్లా పోలీసు కార్యాలయానికి చేరుకొని కృతజ్ఞతలు తెలియజేశారు.

# మితిమీరిన వేగంతో మైదుకూరు డిపో ప్రైవేట్ బస్సుల డ్రైవర్లు

కలసపాడు,అక్టోబర్ 15.అక్షర టైమ్స్:-

మండలం కలసపాడు గ్రామంలోని వైయస్సార్ సర్కిల్ నుంచి బస్టాండ్ కు పోయే మార్గంలో ఉండేటువంటి టర్నింగ్ పాయింట్ ల దగ్గర నుండి మైదుకూరు మైదుకూరు డిపోకు చెందిన ప్రైవేటు బస్సు డ్రైవర్లు మితిమీర వేగంతో టర్నింగ్ పాయింట్ కు రావడంతో పక్కన ఉన్న ఒక మహిళకు బస్సు తగలడం జరిగింది. అందుకు సంబంధించి డ్రైవర్ నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పాటు నిర్లక్ష్యపు మాటలు మాట్లాడడమే కాక మీరు ఎందుకు అంత స్పీడ్ పోతున్నారు అని అడగడంతో వారి మీద దాడి చేయడం జరిగింది. అంతే కాకుండా డ్రైవరు ఏమన్నాడంటే బస్సు తగిలిన మహిళ చచ్చిన తర్వాత వచ్చి అడగండి తర్వాత మాట్లాడదాం అంతేకాదా అని నిర్లక్ష్యపు మాటలు మాట్లాడం జరిగింది. కాబట్టి ఈ విషయం పై ఆర్.టీ.సీ.అధికారులు స్పందించి డ్రైవర్ పై తగిన చర్యలు తీసుకోవాలని కలసపాడు ప్రజలు కోరుచున్నారు.